# అధికార దర్పం

## కందుకూరి వెంకట మహాలక్ష్మి

ఇటూ, అటూ ఓసారి చూసి-గభాల్న బల్లమీదున్న సగం బిస్కట్ల పేకెట్ని తీసి పేంటు జేబులో పెట్టుకుంటున్న సాగర్ని చూసి నిరుత్తరుడైనాడు రాజా.

తనూ, సాగర్ పది నిమిషాల క్రితం ఆ ఇంటికి వచ్చినప్పుడు ఆ పేకెట్లోంచే బిస్కట్లు తీసి బంట్రోతు ఎదురుగా కూర్చున్న అల్సేషియన్ కుక్కకి పెడుతున్నాడు. తనని ఆ బంట్రోతు లోపలికి తీసికెళ్ళినప్పుడు సాగర్ తనతో "రాజా! నువ్వెళ్ళి ఆ కాగితాలమీద సంతకాలు పెట్టించుకు రారా! నేను ఇక్కడే వుంటా" నన్నాడు. 'సరే' అని లోపలికెళ్ళేడు. సంతకాలు చేయించుకుని బైటికొస్తూ సాగర్‌చేసిన ఈ నీచపు పనిని కళ్ళారా చూసాడు. రాజాకి నిజంగానే మతిపోయింది. "ఛీ! ఇంత నికృష్టమైన పని చేసాడేమిటీ వెధవ!" అనుకున్నాడు మనసులోనే. పైకి ఏమన్నా మర్యాదగా వుండదని, బాధపడతాడని చూడనట్లే నటిస్తూ. "ఏరా సాగర్! నా పని అయిపోయింది, ఇంటికెళ్దామా?" అన్నాడు.

"ఓ అయాం రెడీ —" అంటూ హుషారుగా తలెగరేసాడు. ఇద్దరూ కలిసి బస్‌స్టాండుకొచ్చి తనింటివైపుకెళ్ళే బస్సెక్కారు.

రాజా మనస్సు అస్తవ్యస్తంగా వుండి సాగర్‌తో ఇందాకటంత ఫ్రీగా, హుషారుగా కబుర్లు చెప్పలేక పోతున్నాడు. ఎంత మర్చిపోవాలన్నా మరుపు రావటం లేదు.

సాగర్, తనూ ఇన్‌టర్‌నుంచి, బి.ఏ. దాకా ఒకే కాలేజీలో చదువుకున్నారు. అన్నదమ్ముల్లా ఇద్దరూ రోజల్లా కలిసే తిరిగేవారు, కలిసే చదువు కునేవారు. ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న స్నేహితులు. వాదనొచ్చిందంటే మాత్రం మొండిగా వాదించి పట్టుదలగల సాగరే నెగ్గేవాడు. రాజాది కాస్త మెత్తని స్వభావం. దాంతో తప్పొప్పులు ఎవరివైనా, ఏది న్యాయమేది అన్యాయమైన "పోనీలేరా!" అంటూ తగ్గిపోయేవాడు. "అలా అన్నింటికీ తగ్గిపోగూడదు. మనిషిలో పట్టుదల వుండాలి. లేకపోతే ఒకడి చేతిక్రింద నీళ్ళే శరణ్యం" అనేవాడు.

ఇద్దరూ బి.ఏ.లతోటే ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువులాపేసారు. రాజాకి ఢిల్లీలో ఓ ప్రయివేటు కంపెనీలో చిన్న ఉద్యోగం రావడంతో అతను ఢిల్లీ కాపురస్థుడయ్యాడు.

సాగర్‌కి కదుపులోని చల్ల కదలకుండా కాకినాడలోనే ఉద్యోగం వచ్చింది. దాంతో అతని జీవితం నిశ్చింతగానే సాగిపోతోంది.

ఆఫీసు పనిమీద ఢిల్లీకి వచ్చిన సాగర్ ఢిల్లీలో



వున్న వాళ్ళ బాబాయ్ దగ్గిర దిగాడు. వచ్చినరోజే రాజుని చూడ్డానికి వాళ్ళింటికి వెళ్ళేడు. సాగర్ వెళ్ళేసరికి రాజు చాలా హడావిడిగా వున్నాడు. ఎక్కడికో వెళ్ళడానికి తయారవుతున్నాడు. సాగర్ని చూసి చిరునవ్వుతో ఆహ్వానించాడు.

"ఎక్కడికిరా బాబూ ! ప్రయాణం," అన్నాడు ఇటూ, అటూ తిరుగుతూనే తనతో కబుర్లు చెప్తున్న రాజుతో.

"ఈ రోజు మా బాస్ కూతురి పుట్టిన రోజురా ! అక్కడ పన్లు చూసిపెట్టడానికి తొందరగా రమ్మన్నాడు. అందుకే ఈ కంగారురా ! రారా ! అలా బజార్లోకెళ్లి వద్దాం" అంటూ బజారుకెళ్ళి వచ్చారిద్దరు.

మేనేజరింటిదాకా రాజుకూడా వెళ్ళిన సాగర్ తిరిగి వెళ్ళిపోతుండగా "సారీరా ! ఈరోజు ఈ హడావిడివల్ల సరదాగా, సావకాశంగా కబుర్లు చెప్పుకోడం పడలేదు, రేపు సాయంకాలం తొందరగా భోజనానికే వచ్చెయ్య"మని మరీ, మరీ చెప్పి పంపేడు.

"సరే భాయ్ !" అని వెళ్ళిపోయాడు సాగర్.

అన్నమాట ప్రకారం మర్నాడు ఆరుగంటల కల్లా రాజు ఆఫీసు గేటు దగ్గర నిలబడ్డాడు సాగర్.

ఆఫీసునుంచి బైటికొస్తున్న రాజు సాగర్ని చూసి నవ్వుతు "హాయ్ సాగర్ ! వచ్చావా ?" అంటూ పలకరించాడు.

# అధికార దర్పం

"నువ్వు రమ్మంటే రాకపోవడమా ! నీతో ఎన్నో కబుర్లు చెప్పాలని వచ్చినదగ్గరనుంచి తహ, తహ లాడిపోతుంటే ! అందునా మనం కలుసుకుని నాలుగేళ్ళయి పోతోందాయె !" అన్నాడు.

'పదరా ! దారిలో చిన్నపనుంది. అది చూసుకొని ఇంటికెళ్దాం" అన్నాడు రాజు.

"ఇవాళకూడా ఏం పనిరా ?" అన్నాడు సాగర్.

"ఏం లేదురా ? ఈ పేపర్లమీద మా మేనేజర్ చేత సంతకాలు పెట్టించుకుని వచ్చేద్దాం. ఇవి చాలా అర్జంటు పేపర్లురా ! రేపొద్దున్నే డిస్పాచ్ చెయ్యాలి. ఈ రోజు మా బాస్ ఆఫీసుకిరాలేదు. నిన్న వాళ్ళమ్మాయి పుట్టినరోజు అయిందికదా ? అలసిపోయాడుట. సాయంత్రమొచ్చి సంతకాలు పెట్టించుకెళ్ళమని ఫోన్ చేసాడు. జస్టు ఓ పది నిమిషాలేరా ! అటునుంచి మా ఇంటికెళ్ళిపోదాం" అంటు బస్స్టాపువైపుకి దారితీసాడు.

రాజుని అనుసరించాడు సాగర్.

మేనేజరింటికెళ్లి గేటు తీసేసరికి నౌకరేస్తున్న బిస్కట్లు అందుకుంటోన్న ఆల్సేషియన్ వీళ్ళని చూసి గేటుమీదకి దుమికి "భౌ, భౌ" మంది. వచ్చినపని నౌకర్తోచెప్పగానే కుక్కనికట్టే, బిస్కట్ల పేకెట్ బల్లమీదపెట్టి రాజుని లోపలికి తీసుకెళ్ళాడు.

బైటికొస్తూ తన కళ్ళారాచూసిన ఆ దృశ్యాన్ని మర్చిపోదామన్నా మర్చిపోలేకుండా వున్నాడు రాజు. "కుక్కబిస్కట్లు దొంగిలించే అంత నీచానికెందుకు దిగజారాడు ? ! అంత బిస్కట్లు తినాలనివుంటే కొనుక్కుతినలేనంత హీనస్థితిలో లేడే ! చదువుకునే రోజుల్లో ఎంతహుందాగా వుండేవాడు. పైగా మనిషికి గౌరవం, మర్యాద ముఖ్యమని నీతులుబోధించేవాడు. తనే చిన్నపొరపాటుచేసినా ఖండించి చెప్పి తన్ని సరిదిద్దేవాడు. అలాంటిసాగరేనా ఈ పని చేసింది !!" అని అదేపనిగా ఆలోచించసాగాడు. "నమ్మలేని నిజం" అనుకున్నాడు మనసులోనే.

ఇంటి స్టాపు రాగానే బస్సు దిగారిద్దరు.

"ఏరా రాజూ ! అలావున్నావేరా ? మీ మేనేజరేమన్నా అన్నాడా ? లోపలికెళ్లిరాగానే నీ మూడ్ మారిపోయింది ! ఇందాకటి హుషారులేదు, డల్ అయిపోయావేం ?" అన్నాడు.

నగవాచిలా వేసిన ఆ ప్రశ్నకి రాజు వళ్లు మండింది. సాగర్ని గట్టిగా దులిపెయ్యాలనిపించింది. కానీ ఎందుకో ఏమీ అనలేక "ఏం లేదురా ! బాగానే వున్నానే !" అన్నాడు నవ్వడానికి ప్రయత్నిస్తూ.

ఇంట్లోకి రాగానే విశాల ఎదురొచ్చి "అంకుల్ !" అంటూ సాగర్ని చుట్టేసింది. విశాలని ఎత్తుకున్న సాగర్తో "మా అమ్మాయితో కబుర్లు చెప్తూ వుండరా ! అయిదు నిమిషాల్లో


ఒత్తుగా, నిగనిగలాడే,
ఆరోగ్యకరమైన కేశములకొరకు
స్వస్తిక్
పెర్ఫ్యూమ్డ్
కేస్టర్
హెయిర్ ఆయిల్







రోజంతా మీ కేశములను అందంగా, నువ్వినవి నువ్వినట్లే ఉంచేందుకు—— స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ను మీ కుటుంబంలోని వారందరూ మెచ్చుకొంటారు.

స్వస్తిక్ హౌస్హోల్డ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్, బొంబాయి.

shilpi dm 13/78 tel




ముఖం కడుక్కుని వస్తా'' నంటూ లోపలికెళ్లాడు రాజు.

''అంకుల్‌ని అల్లరి పెడుతున్నావా విశాలా !'' అంటూ వేడి వేడి కాఫీలతో లోపలికొచ్చింది రాజు భార్య లలిత.

''లేదు మమ్మీ ! అంకుల్ చూడు నాకు ఎన్ని క్రీమ్‌బిస్కెట్లు తెచ్చారో !'' అంటూ రెండు చేతుల్లో వున్న బిస్కట్లని చూపించి, సంతోషంతో గంతులేస్తూ ఓ బిస్కట్ నోట్లో పెట్టుకుంది.

అప్పుడే లోపలికి ప్రవేశిస్తున్న రాజు కూతురి చేతిలో, నోట్లో బిస్కట్లని చూసి ఒక్కక్షణంపాటు సాగర్‌కేసి ఊపిరి బిగపట్టె కోపంగా, అసహ్యంగా చూసాడు. మరుక్షణమే ''ఛీ!'' అంటూ వచ్చి కూతురి నోట్లోంచి, చేతుల్లోంచి బిస్కట్లు లాక్కుని వీధిలోకి గిరటేసాడు.

నోటి దగ్గర బిస్కట్లని లాక్కుని పారెయ్యడంతో విశాల గట్టిగా ఏడవడం ప్రారంభించింది.

భర్త అలా ఎందుకు చేసాడో అర్థంకాక లలిత నిస్సురాలై చూస్తూ నిలబడిపోయింది. గట్టిగా ఏడుస్తూ విశాల తల్లిదగ్గరకి రాగానే ఎత్తుకుని వూరడిస్తూ 'ఏమయిందండీ? బిస్కట్లలా ఎందుకు పారేసారు?' అంది భర్తవైపు కోపంగా చూస్తూ.

''కుక్కబిస్కట్లు తినే అంత ఖర్మ నా కూతురికేం పట్టలేదు. కావాలంటే వాళ్ళూరు తీసుకెళ్ళి వాడి పిల్లలకి పెట్టుకోమను'' అంటూ భార్యమీద ఎగరడంతో అసలేమీ తెలియని లలితకి ఏమీ అర్థంకాక రాజూ, సాగర్‌లని మార్చి, మార్చి చూసింది. సాగర్ ఈ గొడవతో తనకేం నిమిత్తం లేనట్టు పేపరు చూసుకోసాగాడు. ''కుక్క బిస్కట్లేమిటండీ! క్రీమ్ బిస్కట్లుతెచ్చి సాగర్ దానికిచ్చాడు. నిన్న అతనెదురుగానే ఆ బిస్కట్ల పేకెట్ చింపిందని దానిని చావగొట్టేరు. పాపం వంటేపిల్ల బిస్కట్లకి దెబ్బలుతిందని ఇవాళ తెచ్చి దానికిచ్చినట్లున్నారు. దానికింత రాద్ధాంతం, నామోషీ ఎందుకూ'' అటూ ఈసడింపుగా చూసి విశాలనెత్తుకుని లోపలికెళ్ళిపోయింది లలిత.

అంతవరకూ జరిగిన గల్లంతు, ఘర్షణ ఒక్కసారి ఆగిపోవడంతో, చిన్న గాలిదుమారం లేచి చప్పబడినట్లయి గదంతా నిశ్శబ్దం ఆవరించింది. ఇంత వరకు తనకేం పట్టనట్లు పేపరు చదువుతున్న వాడల్లా, లలిత లోపలికెళ్ళగానే సాగరే ముందుగా ఓ కాఫీకప్పు తీసుకుని, ''కాఫీ తాగరా రాజూ!''అన్నాడు. రాజు ఏమీ మాట్లాడకుండానే కాఫీకప్పు అందుకుని ఖాళీ చేసేడు.

నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ ''రారా రాజూ ! లలిత వంటచేసేలోపల అలా బైటికెళ్ళొద్దాం.'' అంటూ లేచాడు. ఇష్టంలేకపోయినా వెళ్ళక తప్ప లేదు రాజుకి.

సాగర్‌వెంట నడుస్తున్న రాజుకి అంతా అయోమయంగా వుంది. ''ఇన్ని మాటలన్నా సాగర్‌కి చీమ కుట్టినట్లయినా లేదేమిటి! గ్రహించుకోలేదా? అతనెదురుగానే ''కుక్కబిస్కట్ల''ని నిందించినా, బిస్కట్లు బైట పారేసినా ఏమీ పట్టించుకోకుండా తనలోమామూలుగా కబుర్లుచెప్తూ, షికారు రమ్మన్నాడేమిటి!! ఆత్మాభిమానం,గౌరవం, మర్యాద అంటూ లెక్చర్లిచ్చేసాగరేనా ఇంతలామారిపోయింది?! మంచీ, మర్యాద లేకుండా ఆ బిస్కట్లు తెచ్చి నా కూతురికే ఇవ్వడమేమిటి ? వీడికి మతిగానీ పోలేదు కదా ?'' అని ఆలోచించ సాగాడు.

''ఒక్క నిమిషంరా !'' అంటూ ఎదురుగా వున్న ఓ షాపులోకెళ్లి ఇంకో బిస్కట్ల పేకెట్ కొనుక్కొచ్చాడు సాగర్. అంతవరకూ ఓర్చుకున్న రాజుకి ఆ పాకెట్ చూడగానే పట్టలేని ఆగ్రహం వచ్చి, శరీరంలోని రక్తం ఉడకసాగింది. అదెవరి కోసం కొన్నాడో తెలిసినా సాగర్ నోట విని దులిపెయ్యాలని, ఏమీఎరగనట్లు ''అది ఎవరికోసంరా!'' అన్నాడు వీలయినంత సౌమ్యంగా.

''విశాలకిరా ! పాపం ఇందాకా దాని నోట్లో బిస్కట్లు కూడా విసిరేసావు'' అన్నాడు మామూలుగానే.

సాగర్ మాటలకి తారాజువ్వలా లేచాడు రాజు ''ఒరేయ్ సాగర్ ! ఏమిటెరా నీ ఉద్దేశ్యం ? చాల సేపటి నుంచీ నీ చర్యలు చూస్తున్నాను. ఇంటికి భోజనానికి పిల్చి ఎందుకవమానం చెయ్యడమని వూరుకున్నాను. వూరుకున్నగొద్దీ నీ బుద్ధి మరీ దిగజారిపోతోంది. మా మేనేజరు బంట్రోతు కుక్కకి పెడుతున్న బిస్కట్ల పేకెట్ నేను బైటి కొస్తుండగా నీ పేంటు జేబులో దాచడం చూసాను ఆ వెధవ దొంగ గడ్డి తెచ్చి నా పిల్లకే పెట్టేవు. చాటుగా దాచి తెచ్చిన ఆకుక్క బిస్కట్లు కూతురికి పెడుతుంటే ఏ తండ్రి చూస్తూ వూరుకుంటాడురా విసిరెయ్యక ! నీ చర్యలు చూసానని తెలియ చెప్పడానికే అవి నీ ఎదురుగా అలా విసిరేసాను. ఎంత లేనివాడి కూతురయినా దానికి కుక్క బిస్కట్లు తినే అంత ఖర్మ పట్టలేదు. అవి విసిరేసానని సిగ్గుపడి మళ్లీ ఈ పేకేట్ కొన్నావా ? నీ ముష్టి బిస్కట్లు తినకపోతే అదేంచావదు. దయచేసి నా కూతురికి నీ ముష్టి బిస్కట్లు అక్కరలేదు. ఇవ్వకు'' అంటూ ఆవేశంతో ఎగురుతున్న రాజుని చూసి

''ఒరేయి రాజూ! మీ మేనేజర్ కుక్కకి పెడుతున్న బిస్కట్లు కుక్క బిస్కట్లు కావురా! అవి మన లాంటి గుమాస్తాలం మన పిల్లలకి కొనిపెట్టలేని ఖరీదైన బిస్కెట్లే, ఆ మేనేజర్ కుక్కకి తినిపిస్తున్నాడు. కుక్కతింటోన్నవితెచ్చి నీ కూతురి కిచ్చాను


## ప్రేమ వివాహాలు వద్దు!

ప్రేమ వివాహాలపట్ల ఎక్కువమంది జపానుయువతులు విముఖత చూపుతున్నారు. వివాహాలగురించి జికె ఇన్‌స్టిట్యూట్ ఇటీవల ఒకసర్వే జరిపింది. కొన్ని ముఖ్యనగరాలలో నివసించే 698 మంది స్త్రీలను ప్రశ్నించారు. వీరిలో 60శాతం అవివాహితులు కాగా మిగిలినవారు గత అయిదేండ్లలో వివాహమైన వారు. ప్రేమించి వివాహం చేసుకోవాలా అనే ప్రశ్నకు 40.9 శాతం మంది కాదని సమాధానమిచ్చారు. సుమారు 37 శాతం మంది మాత్రం ప్రేమించినవ్యక్తినే వివాహమాడాలని తెలిపారు. ఎక్కువమందికి వివాహం పట్ల వాస్తవదృక్పధంఉన్నట్లు కన్పిస్తున్నది. వీరు వివాహాన్ని నిర్మాణాత్మక ఒప్పందంగా భావించారు.

సినీతారలు
మీకు నచ్చే నలుగురి తారల
సెక్సు ఫొటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి,నటుడి
ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులుగల లైన్ 2 రూ.
కావలసినవారు M.O. చేయండి.
వై.కె.మూర్తి
గాంధీనగర్ విజయవాడ-2



సంతానము, గర్భాశయ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవచికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.
సరోజ నర్సింగ్ హోమ్,
డాక్టర్ యస్. సరోజిని,
H.O. కొత్తపేట చౌకు, విజయవాడ–1.
బ్రాంచి : శీలంవారివీధి,జిన్నాటవర్,గుంటూరు.



పెండ్లి ముందు, తర్వాత!
వ్యక్తిగత గుప్తరోగములకు, శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యవ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును
భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్టు
Dr. RAI (GOVT. REGD)
ఉ॥ 8-00 to 1-00 వరకు సా॥ 4-00 to 9-30 వరకు
* ఆదివారం సెలవు లేదు.
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
మనోహర్ టాకీస్ వద్ద
సెయింట్ మేరీస్ రోడ్
సికింద్రాబాద్-3
PHONE: 76795

**Tourist Services From New Delhi**
మేము డీలక్స్/సూపర్ డీలక్స్ బస్సులతో నడుపుచున్న
విహార యాత్రలలో పాల్గొనండి

1. కాశ్మీర్-శ్రీనగర్-గుల్మార్గ్-పహల్ గాం-అమృతసర్-జ్వాలాజీ-ఢల్‌హౌసీ.
బయలుదేరు తేదీ : ప్రతి శుక్రవారము : 7 రోజులు
**Fare : Rs. 400/-**

2. బదరీనాథ్ మరియు కేదార్ నాథ్
బయలుదేరు తేదీ : ప్రతి శుక్రవారం. 8 రోజులు
**Fare : Rs 400/-**

మరియు ఢిల్లీ పరిసర ప్రాంతములకు ప్రతిరోజు బస్సులు నడుపుచున్నాము
ఆధునిక సౌకర్యములున్న మా అనుబంధ సంస్థయైన 'హోటల్ సదరన్'లో మీరు ఢిల్లీలో నున్నప్పుడు బస చేయవచ్చును. తక్కువరేట్లు-ఎక్కువవసతులు
**Our Cash Receipts are approved for LFC/LTC**
వివరములకు : C. H. V. కోటేశ్వరరావు, partner

SOUTHERN TRAVELS (REGD)
WINNERS OF TRANS WORLD GOLD MEDAL
(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్యసంస్థ)
18/1, ARYA SAMAJ ROAD, KAROL BAGH,
NEW DELHI-110005
SUVARNA
PUSHPA
ఫోన్స్ : 568724/726 & 568728
Madras Office : 33493

# అధికార దర్పం

గనక నీకవి కుక్కబిస్కట్లయ్యాయి. ఒక్కసారి నిన్నటిరోజుని గుర్తుచేసుకో.

మీ మేనేజర్ తన కూతురి పుట్టినరోజుకి మీలాంటి వాళ్ళని పార్టీకి పిల్చాడు. ఎందుకు? ప్రేమతోకాదు. అక్కడకూడా మీకు ఆయన ఆఫీసరే గనక. మీలాంటి వాళ్ళచేత ఇంట్లోకూడా చాకిరీ చేయించుకోడానికి. అప్పుడు నీకు నామోషీలేదురా? ఈ పౌరుషం ఏమయింది? పైగా ఆ పుట్టినరోజు కెళ్తూ ఏదో ప్రెజెంట్ తీసుకెళ్ళాలని తెగ తాపత్రయపడ్డావు. నెలాఖరు డబ్బుల్లేవని నా దగ్గరే ఓ పదిరూపాయలడిగి, బజారంతా తిరిగి ఆ పది రూపాయలకే ఏమీరాక క్రీమ్ బిస్కట్ల పేకెట్ కొన్నావు. ఆ పేకెట్‌చూసి విశాల బిస్కట్లిమ్మని ఏడిచింది. తనకీకావాలని మారాం చేసింది. ఏం,అప్పు చేసి దానికే ఓ పేకెట్ కొనలేకపోయావా?''

''అయితే అందుకు కుక్కకి పెడుతున్నవి తెచ్చిస్తావా?'' అన్నాడు రెచ్చిపోతు.

''ఆగు. రోడ్డుమీదలా ఎగరకు– అంతా విన్నే చూస్తున్నారు. నిన్న నువ్వు ఆ పేకెట్ బల్లమీద పెట్టి లోపలికెళ్ళగానే విశాల చాటుగా ఆ పేకెట్ మూత తెరిచింది. అది చూసి నువ్వు ఉగ్రుడవై పోయావు. ''చిన్నపిల్ల దానికి జ్ఞానంలేదు. తినాలన్న ఆశతప్పు'' అనయినా ఆలోచించకుండా ఆ పేకెట్ చింపినందుకు వళ్ళు తెలీకుండా చావ గొట్టేవు. అది నీ మేనేజర్ కూతురికని, తమ మేనేజర్ కూతురిలాంటిదాన్ని కానని ఆ పసిదానికి తెలిసుంటే అది చింపేది కాదేమో! కానీ నీకో!! నీ కూతురికన్నా ఆ మేనేజర్ కూతురెక్కువ. అందుకే నీ బిడ్డని ఏడిపించి మెహర్బానీ పొందడానికి మేనేజర్ కూతురికి తీసుకెళ్ళేవు'' అన్నమాటల్ని సాగర్ పూర్తిచెయ్యకుండానే రాజా అందుకుని ''అలాగని ఎవరన్నారు? పుట్టిన రోజుకి ఏదో కానుక తీసుకెళ్తారు అలాగే నేనూ కొన్నాను. అది చింపిందని కోపమొచ్చి కొట్టేను. అంత మాత్రాన నా కూతురికన్నా మేనేజర్ కూతురు గొప్పది అన్న అర్థం, భావం ఎక్కడుంది?'' అన్నాడు.

''ఉందిరా! వుంది. మేనేజర్ కూతురే కాదు. అతని కుక్కకూడా నీ కూతురికంటే గొప్పదిరా! అందుకే నువ్వు నీ కూతురికి కొనిపెట్టలేని బిస్కట్లు మేనేజర్ వాళ్ళ కుక్కకి పెడుతున్నాడు. కాదు, కాదు. నువ్వే నీ మేనేజర్ కుక్కకి నీ కూతురికి కొనిపెట్టలేని బిస్కట్లు పెట్టేవురా! చాలీ చాలని జీతాలతో బ్రతుకులు సాగిస్తూ, నెలాఖర్న డబ్బుల్లేకపోయినా అప్పుచేసి, పటాటోపానికి, నీ శక్తికి మించినా బిస్కట్ల ప్యాకెట్ ని కొని నీ మేనేజర్ కూతురికని తీసుకెళ్ళేవు. అవి నీ బిడ్డ తాహతుకి మించిన ఆహారం — నీ యజమాని కుక్కకి ఫలహారమని తెలుసుకో. కావాలంటేచూడు'' అంటూ ఇందాకా మేనేజరింట్లో జేబులో దాచిన బిస్కట్ల ప్యాకెట్ కాగితాన్నితీసి రాజాకి చూపించాడు. దాని మీద ప్రెజెంటెడ్ టు రమా ఫ్రం రాజా'' అని నిన్న తను వ్రాసి అంటించిన కాగితం చూసి ఎప్పటిలాగే సాగర్ ఎదుట తల వాల్చేసాడు రాజా. ★